**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

**తేది : 14 మే, 2022.**

## విద్యార్థి సంఘాల నేతల అరెస్టు దుర్మార్గం

కర్నూలు రాయలసీమ యూనివర్సిటీ విసిని రీకాల్ చేయాలని విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంపై నిర్బంధం ప్రయోగించి విద్యార్థి నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది. విద్యార్థుల ఆందోళనకు మూలమైన విసిని రీకాల్ చేయాలని డిమాండ్ చేస్తున్నది.

కర్నూలు జిల్లాలోని రాయలసీమ యునివర్సిటీలో వి.సి. ఒంటెత్తు పోకడలు పోతూ విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కోవిడ్ నేపథ్యంలో విద్యార్థులకు హాజరు లేదనే నెపంతో 153 మంది విద్యార్థులను డిటెయిన్ చేశారు. దీనిపై ప్రశ్నించిన విద్యార్థులను 4 గురి పైన సస్పెండ్ చేసి అక్రమ కేసులు బనాయించారు. అవినీతికి పాల్పడి అర్హత లేని ప్రొఫెసర్లకు ఉన్నత పదవులు కట్టబెడుతున్నారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తున్నారు. తమ సమస్యలను పరిశీలించి విసిని రీకాల్ చేయాలనే డిమాండ్‌తో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ రోజు విజయవాడలో నిరసన కార్యక్రమం చేయాలని నిర్ణయించారు. పోలీసులు పర్మిషన్ ఇచ్చి కూడా కార్యక్రమం జరుగకుండా అడ్డుకుని విద్యార్థి నాయకులను అరెస్టు చేసి పలు స్టేషన్లకు తరలించారు. ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర అధ్యక్షులు కె.ప్రసన్న కుమార్, ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్, పిడిఎస్‌యు రాష్ట్ర అద్యక్షులు రవిచంద్ర, ఎఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారావు, పిడిఎస్‌యు రాష్ట్ర కార్యదర్శి ఘనిరాజు, నాయకులు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, సాయిలతో సహా 37 మందిని అరెస్టు చేశారు. సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటి సభ్యులు అంద్ర మాల్యాద్రి, కార్పొరేటర్ బి.సత్యబాబులు అరెస్టయిన వారిని పరామర్శించారు.

కార్యక్రమానికి అనుమతి ఇచ్చి కూడా అరెస్టు చేయడం గర్హనీయం. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలి. యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలు, విసి వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణం విచారణ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. అక్రమ కేసులు ఎత్తివేసి వారి విద్యాసంవత్సరం కోల్పోకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి